## వర్షాకాలం... జర జాగ్రత్త






www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



## జేబీపీ పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు






హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 192, శుక్రవారం 14-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వెల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam


## ఢిల్లీ పేలుళ్ల వెనుక

# అల్‌ఖైదా అనుబంధ సంస్థ

### ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 :**

ఢిల్లీ పేలుళ్ల వెనుక అల్‌ఖైదా అనుబంధ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కుట్ర ఉందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించినట్లు సమాచారం. 2025 నవంబర్‌లో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తు ..మిగతా 2లో



## లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు

# పాక్ అండ

### పాక్‌వైపు కన్నెత్తితే భారత్ సర్వనాశనం తప్పదు

### అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రేలాపన

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 :**

పంద్రాగస్టు వేడుకలను రెండు రోజుల్లో భారత్ జరుపుకోనుంది. అలాంటి వేళ.. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కర్ ఎ తైబా చీఫ్‌పై పాకిస్థాన్ మాజీ మంత్రి, అవామీ ముస్లిం లీగ్ నాయకుడు షేక్ రషీద్ అహ్మద్ ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు ..మిగతా 2లో






## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్

# శంకుస్థాపన

### మీరు కొనుకున్న భూమి ఎక్కడికీ పోదు..

### నేనే రిజిస్ట్రేషన్ చేయిస్తా: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 13**

ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలనీలో ప్రసంగిస్తూ ఇళ్ల నిర్మాణం, భూక్రమబద్ధీకరణపై ప్రజలకు హామీ ఇచ్చారు. భూమికి సంబంధించిన డబ్బులు ఏమీ తీసుకోవడం లేదని, ఇల్లు పూర్తయిన తర్వాత మాత్రమే రూ. 5 లక్షలు చెల్లించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ చార్జీలను కూడా మినహాయిస్తున్నట్లు ప్రకటించారు. 22ఎ నిబంధనల కింద ఉన్న భూములకు తనదే పూర్తి భరోసా అని, కోర్టు కేసులు ఉన్నవి మినహా మిగిలిన భూములన్నింటినీ రిజిస్ట్రేషన్ చేయిస్తానని సీఎం హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కూకట్‌పల్లిని ప్రత్యేకంగా చూసి అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. పైసా ఖర్చు లేకుండా తనను ఎంపీగా గెలిపించిన కూకట్‌పల్లి ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే హౌసింగ్ బోర్డు కాలనీలు నిర్మితమయ్యాయని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించిన ఆయన.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఊరవతల ఇళ్లు కట్టి ప్రజలను ఉపాధికి దూరం చేశారని ధ్వజమెత్తారు. పదేళ్ల కేసీఆర్ పాలనకు, తమ ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు గానూ తమ ప్రభుత్వం నెలకు రూ. 7 వేల కోట్లు వడ్డీలు కడుతోందని వెల్లడించారు. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ..మిగతా 2లో

# రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి

### ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం

### సీఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 13 :**

రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు' అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడికక్కడ భూములు అమ్మే కుట్రలు ..మిగతా 2లో

# ఈసీఐ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

### అప్రమత్తంగా ఉండాలన్న సిఇవో

**హైదరాబాద్, ఆగస్టు 13 :**

ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలను సైబర్ మోసగాళ్లు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ ఫేక్ మెసేజ్‌లు వస్తున్నాయని.. ..మిగతా 2లో



# ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి

### పంద్రాగస్టు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

### విద్యుత్, త్రాగునీరు, ఇతర సదుపాయాలు సమకూర్చాలి

### అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి

### అధికారులకు దిశానిర్దేశం చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్

**హైదరాబాద్, ఆగస్టు 13:**

రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పంద్రాగస్టు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగే ప్రాంతాన్ని గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. వర్షాకాలం నేపథ్యంలో కార్యక్రమంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు, వాటర్‌ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, బారికేడింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు, ప్రజల సీటింగ్ సామర్థ్యం, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లను ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కలగకుండా అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేజీ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందున ..మిగతా 2లో



## ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే

### పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు

### మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం...

### కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు

# ఉపాధ్యాయులు ఇలా ఉంటే..

### ముచ్చర్ల స్కూల్‌లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్టక్టర్‌కు ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేధింపులు




- జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన బాధిత యువతి
- అదే స్కూల్లో సొంత ఊరికి చెందిన సీనియర్ ఉపాధ్యాయుడు దౌర్జన్యం
- వేధింపులకు గురి అవుతున్న యువతి
- పిల్లలకు విద్య బుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి నిశ్చయమైన బుద్ధి చూపారు
- మహిళల ఉపాధ్యాయురాలుపై ఆగడాలకు అడ్డుకట్ట ఉందా? లేనట్టా? సభ్య సమాజం ఎటు పోతుంది
- జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..?

# మహిళలకు రక్షణ ఏది..?

**కామేపల్లి,ఆగస్టు 13 (భద్రాద్రి న్యూస్):**

కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల ఎంపీపీ ఎస్ స్కూల్‌లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యువతి పై అదే పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆమడల ప్రసాద్ వేధింపులకు పాల్పడుతున్నట్లు బాధిత యువతి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి కు ఫిర్యాదు చేసింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది.ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన భార్యకు ఉద్యోగం ఇప్పించాలనే ఉద్దేశంతో ఈ యువతి పై అనుచిత వాక్యాలు వేధింపులకు గురి చేస్తూ.తన విధులకు ఆటంకం కలిగిస్తూ తరగతి గదిలోకి వచ్చి సెల్ ఫోన్‌తో ఫోటోలు, వీడియోలు తీస్తూ ఆమెను బెదిరిస్తున్నారని బాధిత ఇన్‌స్ట్రక్టర్ డీఈఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.పిల్లల తల్లిదండ్రులతో తనపై తప్పుడు ప్రచారం చేయిస్తూ, తను తీసుకొచ్చిన పిల్లలను తన తరగతి గది నుండి బలవంతంగా మొదటి తరగతి గదుల్లోకి మారుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గత నెల రోజులుగా జరుగుతున్న ఈ వేధింపుల వల్ల తన విధులు నిర్వహించడం కష్టంగా మారిందని ఆమె ఆ ఫిర్యాదులో వాపోయారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తన విధులకు రక్షణ కల్పించాలని ఆమె జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.




జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన ఫిర్యాదు నకలు

# ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే

**న్యూఢిల్లీ, ఆగస్టు 13 :**

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈఃూంఎ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్



తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి

మొదటి పేజీ తరువాయి...

చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ.2,000 కోట్ల విలువైన



హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి హూవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..' ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము' అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు. హక్కులు, వివాదాలు తేలకముందే ఈ భూములను కొనుగోలు చేస్తే.. భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్ తరాలకు అందించాల్సిన విలువైన హెరిటేజ్ భూములను అమ్మాలని చూడటం దారుణమని మాజీ మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారిలా కాకుండా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించాలని హితవుపలికారు. అనుముల బ్రదర్స్ ప్రయోజనాల కోసం కాదని.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ముఖ్యమంత్రిగా ఉండాలని... లేదంటే చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు




అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. 'గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి' అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి

మొదటి పేజీ తరువాయి...

ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనంలో పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

### మళ్లీ మొదటికొచ్చిన

# ఓటుకు నోటు కేసు

**ఫస్ట్ నుంచి వినాల్సిందే**

**మళ్లీ మొదటికి వచ్చిన ఓటుకు నోటు వ్యవహారం**

**తుది విచారణ సమయంలోనే పదవీ విరమణ పొందిన జడ్జీలు**

**'పార్ట్‌హెడ్ మ్యాటర్'గా సీజేఐ ధర్మాసనం ముందు విచారణకు వచ్చిన పిటిషన్లు**

**హైదరాబాద్, ఆగస్టు 13:**

సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు మళ్లీ మొదటికొచ్చింది. గతంలో ఈ కేసుపై విచారణ జరిపిన జడ్జీలు పదవీ విరమణ పొందటంతో కేసు మళ్లీ మొదటి నుంచి వినాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈరోజు 'పార్ట్‌హెడ్ మ్యాటర్'గా సీజేఐ ధర్మాసనం ముందు ఓటుకు నోటు పిటిషన్లు విచారణకు వచ్చాయి. అయితే కేసు విచారణ జరుపుతున్న న్యాయమూర్తులు పదవీ విరమణ పొందడంతో కేసు విచారణ మళ్లీ మొదలు పెట్టాల్సిందేనని సీజేఐ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవహారానికి సంబంధించిన అంశాన్ని ఏసీబీతో విచారణ చేయించడంపై సుప్రీంకోర్టులో రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య పిటిషన్లు దాఖలు చేశారు. ఇదే కేసులో బీఆర్ఎస్ నేతలు సైతం ఇంప్లీడ్ అయ్యారు. పార్ట్‌హెడ్ అని సీజేఐ ధర్మాసనం దృష్టికి బీఆర్ఎస్ నేతల తరపు న్యాయవాది తీసుకొచ్చారు. కొత్త కేసుగానే విచారణ చేపడతామని సీజేఐ తేల్చి చెప్పారు. ఇందుకు తగిన తేదీ, సమయం కేటాయించనున్నట్లు సీజేఐ ప్రకటించారు. తదుపరి విచారణను వాయిదా వేశారు.





## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్
# శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పాలనా సేవలు ఇబ్బంది లేకుండా మూడు భాగాలుగా విభజించామని చెప్పారు. సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎలాంటి ఒడుదొడుకులు ఎదురైనా ఎదుర్కొంటానని, ప్రజలు అండగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## ఢిల్లీ పేలుళ్ల వెనుక
# అల్‌ఖైదా అనుబంధ సంస్థ

మొదటి పేజీ తరువాయి...

నేపథ్యంలో ఈ అంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆల్‌ఖైదా ప్రాంతీయ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఉగ్రవాద సంస్థగా నివేదిక పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల నుంచి మద్దతు, ఆశ్రయం లభిస్తున్నట్లు ఐక్యరాజ్య సమితి నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. దీంతో పలు ప్రాంతాల్లో అల్‌ఖైదా నెట్‌వర్క్ మరోసారి బలపడుతున్నదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భారత్ సహా ఆయా దేశాల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు అల్‌ఖైదా ముప్పుగా మారే అవకాశం ఉందని భద్రతా వర్గాలు భావిస్తున్నాయి. 2025 నవంబర్‌లో ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన కుట్ర, ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి నివేదికలోని అంశాలు కీలకంగా మారాయి. అల్‌ఖైదా తన కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రాంతీయ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తాలిబన్ల మద్దతుతో పలు ప్రాంతాల్లో సురక్షిత స్థావరాలు లభిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఈ నివేదికతో మరోసారి చర్చకు వచ్చాయి. ఉగ్రవాద సంస్థల కదలికలను నిశితంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఢిల్లీ పేలుళ్ల కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే కొద్దీ ఈ అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్‌పై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## లష్కరే చీఫ్ హఫీజ్ సయీద్‌కు
# పాక్ అండ

మొదటి పేజీ తరువాయి...

చేశారు. లష్కర్ ఎ తైబా చీఫ్ హఫీజ్ సయీద్‌కు తాను సేవకుడిని ఆయన ప్రకటించారు. హఫీజ్ సయీద్ వెంట పాకిస్థాన్‌తోపాటు తాము ఉన్నామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాకిస్థాన్ వైపు కనీసం కన్నెత్తి చూస్తే భారత్‌ను అల్లా నాశనం చేస్తారని హెచ్చరించారు. ఆ దేశంలో పక్షుల కిలకిలారావాలు వినపడవని అన్నారు. దేవాలయాల్లో గుడి గంటలు కూడా మోగవని తీవ్ర స్వరంతో పాక్ మాజీ మంత్రి పేర్కొన్నారు. భారత్‌లో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏం జరగదని ఆయన అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు తన ఫోన్‌లో హఫీజ్ సయీద్ ఫోన్ నెంబర్‌ను అధికారులు గుర్తించారని చెప్పారు. దీంతో ఆ దేశం నుంచి తనను బహిష్కరించారని ఈ సందర్భంగా పాక్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ గుర్తు చేసుకున్నారు. బహిరంగ సభలో షేక్ రషీద్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియో వైరల్ అవుతోంది. లష్కర్ ఎ తైబా సీనియర్ కమాండర్, పాకిస్థాన్ మార్కజీ ముస్లిం లీగ్ అధ్యక్షుడు ఖాలీద్ మసూద్ సంధుతోపాటు ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీ సభ్యుడు ఖారీ మొహమ్మద్ యాకూబ్ షేక్ సమక్షంలో పాక్ మాజీ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు షేక్ రషీద్ అహ్మద్ ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. 2020 నుంచి 2022 వరకు ఇమ్రాన్ క్యాబినెట్‌లో దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రిగా పని చేశారు. అవామీ ముస్లిం లీగ్‌ను షేక్ రషీద్ స్థాపించారు.




## ఇసిఐ పేరుతో
# ఫేక్ మెసేజ్‌లు

మొదటి పేజీ తరువాయి...

వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్ ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు. బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు ఇఅఎ, తెలంగాణ అఇక్ష కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# జేబీపీ పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు

**- టెండర్ రద్దుతో చేతులు దులుపుకోవడం కాదు..**
**- అవినీతి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**- ప్రజా పోరాటాలకు ఎవరైనా తలవంచాల్సిందే**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**పాల్వంచ, ఆగస్టు13 ( భద్రాద్రి న్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న నిరంతర ప్రజా పోరాటానికి మరోసారి విజయం లభించిందని ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.జైభీమ్ రావ్ భారత్ పార్టీ పోరాటం నేపథ్యంలో డీపీఆర్ టెండర్‌ను రద్దు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.పాల్వంచ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో యెర్రా కామేష్ మాట్లాడుతూ..ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా,పారదర్శకతకు తావులేకుండా వ్యవహరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలపై న్యాయబద్ధంగా,నిరంతరం పోరాటం చేస్తే చివరకు అధికార యంత్రాంగం కూడా ప్రజల డిమాండ్లకు తలవంచాల్సిందేనని అన్నారు. “డీపీఆర్ టెండర్ రద్దు చేయడంతో సమస్య పూర్తయినట్లు అధికారులు భావించకూడదని”,టెండర్ ప్రక్రియలో అవినీతి,అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేవలం “టెండర్ రద్దు చేసి చేతులు దులుపుకోవడం ప్రజలను మోసం చేయడమే” అని యెర్రా కామేష్ వ్యాఖ్యానించారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే ఏ ప్రయత్నాన్నైనా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అడ్డుకుంటుందని ఆయన హెచ్చరించారు.టెండర్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని,నిబంధనలను ఉల్లంఘించిన అధికారుల పాత్రపై విచారణ జరిపించాలని,ఇప్పటికే డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్,తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు.ప్రజా సమస్యలపై జేబీపీ పోరాటం ఇక్కడితో ఆగదని యెర్రా కామేష్ తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలు,ప్రజా నిధుల దుర్వినియోగంపై పార్టీ నిరంతరం నిఘా ఉంచుతుందని అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు




తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతుంది” అని యెర్రా కామేష్ స్పష్టం చేశారు,డీపీఆర్ టెండర్ రద్దు ప్రజా పోరాటానికి వచ్చిన ప్రాథమిక విజయమేనని,అయితే అసలు బాధ్యులపై చర్యలు తీసుకున్నప్పుడే పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు.
విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పాల్వంచ,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు నిట్టా నర్సింహా,శంకర్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాలం... జర జాగ్రత్త





**- పరిసరాలు వ్యక్తిగత శుభ్రత అవసరం**
**- కలుషిత నీరు ఆహారం తినొద్దు**
**- రోగాల బారిన పడితే నిర్లక్ష్యం వద్దు**
**- ఈ సీజన్ లో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం**
**- జాగ్రత్తగా ఉండాలంటున్నా వైద్యులు**

**చంద్రుగొండ ఆగస్టు 13(భద్రాద్రి న్యూస్):**
వర్షాకాలశీ... వ్యాధులకు ఆజ్యం పోసే సమయం. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే అనారోగ్యం పాలవుతాం. పరిసరాలు చెత్త చెదరంతో నిండిపోతే దోమలు విజృంభిస్తాయి. దీంతో వివిధ రకాల వ్యాధుల బారిన పడతాం.అలాగే కాలుషిత తాగునీటి వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయి. వానాకాలంలో అనారోగ్యం పాలవకుండా ఉండాలంటే కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు..

**- దోమలు వల్ల వచ్చే వ్యాధులు**
మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, మెదడువాపు, చికెన్ గున్య,లాంటి వ్యాధులు వస్తాయి. నీటిలో పెరిగే ఆడ అనాఫినిష్ దోమ వల్ల మలేరియా వ్యాప్తి చెందుతుంది. చలి వణుకుతో కూడిన జ్వరం చెమటలు పడటం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే మురుగు నీటిలో పెరిగే దోమ కాటు వల్ల ఫైలేరియా సోకుతుంది దీనివల్ల కాళ్లు చేతులకు వాపులు వస్తాయి. కాళ్లకు వచ్చిన వాపు దీర్ఘకాలంగా ఉండిపోయే అవకాశం ఉంది. మొదట్లోనే గుర్తించకపోతే జీవితాంతం బంధిస్తుంది.పాత డబ్బాలు,కుండలు, కొబ్బరి చిప్పలు, ఎయిర్ కూలర్, పూలకుండీలు, వాహన టైర్లు, ట్యూబ్ లో ఉన్న నీటి నిల్వల్లో ఏడీస్ దోమ పెరుగుతుంది.ఆ దోమ కాటు వల్ల డెంగ్యూ సోకుతుంది దీనివల్ల ఎముకలు, కండరాళ్లు,కీళ్ల నొప్పులతో కూడిన తీవమైన జ్వరం, చర్మంపై మచ్చలు, చిగుళ్ళు ముక్కు, మలం ద్వారా ఎక్కువ శాతం రక్తం పోతుంది. క్యూలెక్స్ దోమ కాటు ద్వారా మెదడువాపు వ్యాధి బారిన పడతాం. హఠాత్తుగా తీవమైన జ్వరం, తలనొప్పి, వాంతులు స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చిన్నారులలో ఎక్కువగా మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. అలాగే దోమల వల్ల వచ్చే మరో ప్రమాదకవ్యాధి చికెన్ గున్యా,జ్వరం కీళ్లలో భరించలేనంత నొప్పులు వస్తాయి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది.

**- కలుషిత నీటి వల్ల**
గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటిని సరఫరా చేసే పైప్ లైన్లు లీకేజీ కారణంగా నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది.దీని ద్వారా డయేరియా, కామెర్లు, టైఫాయిడ్, రక్త బంక ,విరోచనాలు, అమీబియాసిస్ లాంటి వ్యాధులు సంభవిస్తాయి.

**- తీసుకోవాల్సిన జాగ్రత్తలు**
ఆహారం తినే ముందు మలమూత్ర విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కాచి చల్లార్చి వడబోసిన నీటిని తాగాలి. శుభ్రంగా కడుక్కొని కూరగాయలు, ఆకుకూరలు ,పండ్లు మూతలు పెట్టని ఆహారాన్ని, కలుషితమైన ఆహారాన్ని తినకూడదు.ఆహార పదార్థాలపై బొద్దింకలు,ఈగలు, దోమలు,వాలకుండ చూసుకోవాలి. రైతులు కూలీలు చెరువులు కుంటలు కాల్వలో పారే నీటిని తాగకుండా ఉండటం మంచిది.

**- నివారణ చర్యలు :** ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రం చేసుకోవాలి. గుంటలు లోతట్టు ప్రదేశాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి. చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలి. ఇంటి ఆవరణలో ఉన్న పాత రేకు డబ్బాలు, కుండలు,కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, లాంటి వాటిలో నీరు లేకుండా చూసుకోవాలి. దోమలు కుట్టకుండా ఇళ్లల్లో దోమతెరలను వాడాలి.

# ఎమ్మెల్యే తనయుడి చేతుల మీదుగా హైదరాబాద్ ఇరానీ టీ స్టాల్ ప్రారంభం

**కారేపల్లి, ఆగస్టు 13(భద్రాద్రి న్యూస్ రాములు):** సింగరేణి మండలం కారేపల్లిలో గుగులోత్ నరేష్ నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఇరానీ టీ స్టాల్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు విగ్నేష్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టీ స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విగ్నేష్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని, ప్రజల ఆదరణ పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.
టీ స్టాల్ నిర్వాహకుడు గుగులోత్ నరేష్ మాట్లాడుతూ కారేపల్లి ప్రాంత ప్రజలకు హైదరాబాద్ ఇరానీ టీ ప్రత్యేక రుచిని అందించాలనే ఉద్దేశంతో ఈ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన టీతో పాటు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేకే సోలార్ అధినేత జేకే మహేష్, కారేపల్లి సర్పంచ్ టోనీ, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన మిషన్ వాక్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బాదావత్ రవి వీడియో కాల్ ద్వారా నరేష్‌ను అభినందించారు. అలాగే జవాన్ బానోత్ దశరథ్, మిషన్ వాక్ సభ్యులు షరీఫ్, సాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నరేష్ సతీమణి నశ్రిన్, తండ్రి రాములు, కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. అనంతరం అతిథులు ఇరానీ టీని రుచి చూసి నూతన వ్యాపారం



విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్షరం ఆయుధం ప్రెస్ క్లబ్ తరఫున అంగోత్ రాములు, భూక్య రవీందర్ నూతన వ్యాపార నిర్వాహకుడు గుగులోత్ నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సామ్రాజ్యవాదానికి సింహస్వప్నం ఫిడెల్ కాస్ట్రో

**కారేపల్లి, ఆగస్టు 13(భద్రాద్రి న్యూస్ రాములు ):** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప విప్లవ నాయకుడు, సోషలిస్టు క్యూబా విప్లవ నిర్మాత ఫిడెల్ కాస్ట్రో అని సీపీఎం సింగరేణి మండల కార్యదర్శి కె. నరేంద్ర అన్నారు. ఫిడెల్ కాస్ట్రో శతజయంతి సందర్భంగా సీపీఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కారేపల్లిలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ముక్క సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కె. నరేంద్ర మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదానికి ఫిడెల్ కాస్ట్రో సింహస్వప్నంగా నిలిచారని అన్నారు. క్యూబాలో సోషలిస్టు వ్యవస్థను కూల్చేందుకు అమెరికా అనేక విధాలుగా ప్రయత్నించినప్పటికీ, కాస్ట్రో నాయకత్వంలో క్యూబా ప్రజలు వాటిని ఎదుర్కొని తమ విప్లవాన్ని కాపాడుకున్నారని పేర్కొన్నారు. క్యూబా ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా లభించిన మద్దతు కూడా కీలక పాత్ర పోషించిందన్నారు. అమెరికా క్యూబాపై కొనసాగిస్తున్న ఆంక్షలు, ఒత్తిళ్లను ఆయన తీవ్రంగా విమర్శించారు. క్యూబా సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, ఆ దేశంపై



విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశంలో విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇవ్వాలని నరేంద్ర కోరారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు కార్మికులు, రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా విధానాలు ఉండాలని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడమే ఫిడెల్ కాస్ట్రోకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఆర్.ఎల్. శ్రీరాములు ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేకల తిరుపయ్య, మంద శ్రీను, తొగర బాబు, రాబోతు రమేష్, తురక కోటయ్య, పేర్న సాంబయ్య, తురక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు కుంటల భూమి ఇస్తే ఓకే లేకపోతే అంతు చూస్తానని బెదిరింపులు

**చంద్రుగొండ,(భద్రాద్రి న్యూస్):** ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని మండలంలో అధికారులను బెదించటం పరిపాటిగ మారిందనే విమర్శలున్నాయి. ఇటీవల సమాచారం చట్టం ప్రకారం రెవెన్యూ భూముల వివరాలను తెలుసుకున్న ఓ సామాజిక వర్గం నాయకుడు చంద్రుగొండ సబ్ రిజిస్టర్లు ను గత కొంతకాలంగా అనధికారికంగా తనకు రెండు కుంటల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని తెలుస్తోంది. రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి హమి రాకపోవడంతో మద్యం సేవించిన సదరు ఆ నాయకుడు ఈనెల 11 న సబ్జస్టార్ కార్యాలయంలోకి చొరబడి సబజిస్టార??ను నేరుగా బెదిరించాడనే ఆరోపణలు వస్తున్నాయి. గంటన్నర పాటు రెవెన్యూ కార్యాలయంలో దర్జాగా కూర్చొని బెదిస్తుండటంతో విసుగు చెందిన సబ్ రిజిస్టార్ చంద్రుగొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వటం, అక్కడకు పోలీసులు వచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోకపోగా నిమ్మకునీరెత్తన్నట్లు వ్యవరించి, రాచమర్యాదలతో పోలీసులు సదరు ఆ వ్యక్తి ని అక్కడ నుండి పంపించడం గమనార్హం. తనను బెదిరించి, కార్యాలయ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని కనీసం పోలీసులు అదుపులోకి తీసుకొలేదని సబరిజిస్టార్ ఉన్నతాధికారులకు, తోటి తహసీల్దార్ల వద్ద వాపాయిన్నట్లు విశ్వసనీయ సమాచారం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి దౌర్జన్యంగా ప్రవేశించటమే కాకుండా మద్యం మత్తులో విధులకు ఆటంకం కలిగించిన అతనిపై పోలీసు, రెవెన్యూశాఖలు చర్యలు తీసుకోకపోవడం పట్ల మండల ప్రజలు విస్మయం చెందుతున్నారు.

# లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం



**పాల్వంచ ,ఆగస్టు13(భద్రద్రి న్యూస్):** పాల్వంచ మండల పరిధిలోనిపాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ పరిధిలో కొంతకాలంగా నెలకొన్న విద్యుత్ లో-వోల్టేజ్ సమస్యను గుర్తించిన సర్పంచ్ అజ్మీరా రుక్మ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు రూరల్ విద్యుత్ శాఖ ఏఈడీ హుస్సేన్,ఏఈ రవి తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అధికారుల సహకారంతో గురువారం పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీలో 25 కేవీ డీపీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.దీంతో గ్రామంలో లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రుక్మ,ఉప సర్పంచ్ మార్గం అంకయ్య, వార్డు సభ్యులు,విద్యుత్ శాఖ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న ప్రజాజ్యోతి విలేకరి గాడెపల్లి వీరభద్రంను పరామర్శించిన

*- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)*



**పాల్వంచ ,ఆగస్టు 13, (భద్రాద్రి న్యూస్) :** పాల్వంచలో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి విలేకరి గాడెపల్లి వీరభద్రం ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని పాల్వంచ కు తీసుకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని ) ఆయనను పరామర్శించారు. గురువారం టీచర్స్ కాలనీలోని వీరభద్రం నివాస గృహంలో ఆయనను శస్త్రచికిత్స విషయమై అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎలాంటి సహాయం అయినా తన దృష్టికి తీసుకొస్తే తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు, కోనేరు చిన్ని వెంట కార్పొరేటర్లు హరిహరన్ యాదవ్, రావి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ ఆ0తోటి పాల్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్ ఎస్ జె కే అహ్మద్, జొన్నాద కృష్ణ, మాలంపాటి కిరణ్, అక్బర్ తదితరులు

# నేడు భారీ యాత్రకు తరలిరండి



**చంద్రుగొండ భద్రాద్రి న్యూస్:** హల్ద్వానీ లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పట్ల జరిగిన వివక్ష పూరిత, అవమానకర చర్యకు నిరసనగా నేడు జిల్లా కేంద్రంలో భారీ యాత్ర చేపట్టనునట్లు చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోతు వెంకట రమణ అన్నారు.ఏఐసిసి ఆదేశాల మేరకు భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది అని అన్నారు.ఈ హేయమైన చర్యను ఖండిస్తూ పార్టీ అధ్యక్షునికి సంఘీభావం తెలియజేయడానికి ఉదయం 10:00 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో “భారీ యాత్ర మరియు సత్యాగ్రహం” నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలి. ఆయన కోరారు

# కారేపల్లిలో ఘనంగా రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు



**కారేపల్లి, ఆగస్టు 13(భద్రాద్రి న్యూస్ రాములు):** రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కారేపల్లిలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ భద్రు నాయక్, ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం కారేపల్లి ప్రధాన కేంద్రంలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి రేణుకా చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధరావత్ భద్రు నాయక్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆశీస్సులతో కారేపల్లి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. మండలానికి సంబంధించిన ముఖ్యమైన అభివృద్ధి అంశాలపై చర్చించి, ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రేణుకా చౌదరి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లావణ్య, లక్ష్మణ్, గుగులోత్ వీరన్న, పులి శక్రు నాయక్, రమేష్, గుగులోత్ రాము, వినాయక్, యశ్వంత్, రాందాస్, బబ్లు తదితరులు పాల్గొన్నారు. రేణుకా చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# రాయపాటి రవి మృతికి సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ నివాళి

**- పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు**



**సింగరేణి, ఆగస్టు 13 (భద్రాద్రి న్యూస్ రాములు):** కోమట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన రాయపాటి రవి గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం 10.30 గంటల సమయంలో గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తుల్లో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ రాయపాటి రవి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోమట్లగూడెం సర్పంచ్ జయసుధ, కొమ్ముగూడెం సర్పంచ్ కల్తి భద్రయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ కడప పుల్లారావు, హోటల్ రామ్మూర్తి, వేముల రామ్మూర్తి, ఉపేందర్, కాపు చంద్రం, కాపు ప్రభాకర్, కాపు సుధాకర్, వెంకన్న, రాంబాబు, పేనక వెంకన్న, కర్పాటి సీతారాములు, కోడెం సత్యం, సింగు, భద్రం సార్, సత్యం సార్ తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాయపాటి రవి మృతికి సంతాపం తెలిపారు.

# వైరాలో ఘనంగా కట్ల రంగారావు ఆధ్వర్యంలో రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

**- రేణుక చౌదరి జన్మదిన వేడుకలు సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం**





**వైరా, ఆగస్టు 13, (భద్రాద్ర న్యూస్) :** వైరా నియోజకవర్గ మండల గొల్లపూడి గ్రామ వృద్ధాశ్రమంలో రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల రంగారావు ఆధ్వర్యంలో వృద్ధులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తల్లిని కోల్పోయిన కూతుళ్లకు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ఓదార్పు

**మృతురాలు ఉమా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి.. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**





**కారేపల్లి, ఆగస్టు 13 (భద్రాద్రి న్యూస్ రాములు):** సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు వడ్డే ఉమా ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం ఆమె స్వగ్రామంలో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమానికి వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంద్రావతి హాజరై ఉమా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమాకు ఇద్దరు కూతుళ్లు ఉన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, జిల్లా యువజన నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, తాత వెంకటేశ్వర్లు, తాత ఉపేందర్, సురపరెడ్డి రవీందర్ రెడ్డి, చాగంటి కోటయ్య, తమ్మిని ముత్తయ్య, దొంతు దాసు, వడ్డే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని ఉమాకు నివాళులర్పించారు.

# అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు



**వైరా, ఆగస్టు 13, (భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ మండల పరిధిలోని ప్రభుత్వ స్థానిక సంస్థ పాఠశాలలో గురువారం నుంచి అల్పాహార కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ లు, అమ్మ ఆదర్శ పాఠశాల, కమిటీ సభ్యుల సమన్వాయంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు, పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, శారీరిక, మానసిక వికాసానికి తోడ్పడడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని, ఈరోజు నుంచి ప్రతిరోజు ఉదయం 8. 00 గంటలకు వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలకు అల్పాహారం సరఫరా చేయటం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి




చావా శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులందరూ అల్పాహార కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోనే ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి సహకరిస్తున్న గ్రామ సర్పంచులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, ఉపాధ్యాయులు, హరే కృష్ణ ఫౌండేషన్ లకు, ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

# వైరాలో ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల సంక్షేమమ పథకాలు అందించాలి**
**- ఫోటోగ్రాఫర్ జిల్లా ఫోటో ఆడియో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు మారగాని వెంకట్**





**వైరా, ఆగస్టు13, (భద్రాద్రి న్యూస్)** వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ గండగల పాడు సాయిబాబా ఆలయంలో నూతన మండల కమిటని గురువారం ఎన్నుకోవడం జరిగింది. వైరా మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బట్ట కృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, రాష్ట్ర నాయకుడు దేవర నాగరాజు చేతుల మీదుగా గండగల పాడు సాయిబాబా ఆలయంలో నూతన కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, రాష్ట్ర నాయకుడు దేవర నాగరాజు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, యూనియన్ అభివృద్ధి కోసం నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ఇళ్ల నిర్మాణం కోసం రుణ సదుపాయం కల్పించాలని కోరారు. రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి ఫోటోగ్రాఫర్ భరోసా పథకం సభ్యులుగా చేరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బట్ట కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కాకటి వినోద్ కుమార్, కోశాధికారి తేలపుట్ల ప్రసన్న, ఈ కార్యక్రమం అనంతరం అధ్యక్షులకు ఘన సన్మానం చేశారు. ఈ సంఘం గౌరవ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, కుటుంబ భరోసా ఇన్చార్జి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, నాగేశ్వరరావు, రవి, శ్రీను, గొడ్ల ప్రశాంత్ ,తడకమళ్ళ వెంకటేశ్వర్లు, దావీదు, ప్రేమ్ కుమార్, కిషోర్, ఆనంద్, అక్రమ్, రాజు, ఉదయ్, అనిల్, హరి, సంతోష్, నాగ, అన్వేష్, సాయి, అక్రమ్, రవి, తదితరులు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

# చేతబడి తిరగబడితే.. ఫామ్‌హౌస్ నుంచి మళ్లీ బయటకు రాలేరు: సీఎం రేవంత్ ఫైర్

**కూకట్ పల్లి లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు , స్థానిక ఎమ్మెల్యే,అధికారులు**



**కూకట్‌పల్లి, ఆగస్టు 13:**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో పేదల కోసం నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం రెడ్డి భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికారులు లు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రాష్ట్రానికి కరువు రావాలని, చివరికి చేతబడి పూజలు చేశారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.చేతబడి చేస్తే అది తిరగబడి మళ్లీ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాకుండా అష్టదిగ్బంధం చేస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు కుట్ర రాజకీయాలకు దిగుతున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక రోజుకు 18 గంటలు కష్టపడుతూ, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పులు కడుతున్నామని చెప్పారు. సీఎం రేవంత్, గతంలో దొడ్డు బియ్యం ఇస్తే బర్రెలకు దానాగా వేసేవారని, కానీ తాము అధికారంలోకి రాగానే సన్నబియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే సిలిండర్, మరియు మహిళా సంఘాలకు 65 వేల కోట్ల రుణాలు అందించామని సీఎం గుర్తుచేశారు.రాష్ట్రంలో విధ్వంసకర రాజకీయాలను పక్కనపెట్టి తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని సవాల్ విసిరారు . ఇప్పుడు తాము క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్లు, పేదల కోసం అద్భుతమైన ఎల్ఐజీ టవర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆయన అభినందించారు. రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చే వరకు నిద్రపోబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల గురించి రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ భూమి మీకు ఇప్పిస్తానని సీఎం హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే విపక్షాలకు ప్రజలే తగిన సమయాల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట సీఐ సురేష్‌ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్**

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని స్థానిక శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ సురేష్లను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, మిత్రబృందంతో కలిసి కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సీఐ సురేష్‌లను కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్లాస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, వ్యాపారులు, యూనియన్ సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. యూనియన్‌కు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా సభ్యులకు అవసరమైన సేవలు, సమావేశాలు, సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ కార్యాలయం ఉ పయోగపడుతుందని తెలిపారు. అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూనియన్ సభ్యులు, కార్మికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, యూనియన్ నాయకులు జిల్లా వెంకటేష్, కిషన్, వినయ్, అర్షద్, రషీద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలి

**గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం. హృదయ రాజు**

**గద్వాల ,ఆగస్టు13:**






స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలి (కో-ఎడ్యుకేషన్) ను జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం. హృదయ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు పరిశోచనలు చేశారు. లి క్రమశిక్షణ, సమయపాలన: విద్యార్థులందరూ కళాశాలలో అత్యంత క్రమశిక్షణతో ఉండాలని, ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకల్లా ప్రార్థనకు హాజరుకావాలని సూచించారు. గద్వాల్ పట్టణంలో ఉండే విద్యార్థులు కూడా సమయపాలన పాటించాలన్నారు.

మొబైల్ వాడకంపై నిబంధనలు: విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీల వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. కళాశాలకు మొబైల్స్ తీసుకురాకూడదని, ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులు అనివార్య కారణాల వల్ల తెచ్చినా కళాశాల సమయంలో ఖచ్చితంగా స్విచ్ ఆఫ్ చేసి ఉంచాలని ఆదేశించారు.

పరిశుభ్రత -- చదువు: కళాశాల పరిసరాలను, బోధించే పాఠాలను శ్రద్ధగా విని, ప్రతి అధ్యాయం పూర్తయిన వెంటనే ప్రశ్నలు-జవాబులు పూర్తిస్థాయిలో నేర్చుకోవాలని చెప్పారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహం: ఉన్నత ఆశయాలు ఉ ండి, ఆర్థిక లేదా ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, ఇందుకు అధ్యాపకులను లేదా నిర్వహించారు. బోధనా డైరీలు , మార్కుల రిజిస్టర్లను తనిఖీ చేశారు. నిర్ణీత సమయంలోగా పాఠ్యాంశాలను పూర్తి చేయాలని, పరీక్షలు పూర్తయిన వెంటనే మూల్యాంకనం చేసి మార్కులను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.అధ్యాపకులు, సిబ్బంది ఖచ్చితమైన